# సైకాలజీ

"ఏమండీ? ఇంకా పడుకోరేం? చాలా పొద్దుపోయింది."

"............"

"ఏమండీ? మిమ్మల్నే!..."

"ఆ... ఏమిటే అన్నావ్?"

"అయ్యో, మీ పరధ్యాన్నం బంగారం గానూ? ఆ రాసేదేమిటో కొంచెం కట్టిపెట్టండి. రేపు పొద్దున్నే లేచి సావకాశంగా రాసుకోవచ్చు"

"అబ్బా! నన్ను విసిగించకు జానకీ;"

"అబ్బో! దొరగారికి క్షణం తీరిక లేదు; దమ్మిడీ ఆదాయంలేదు పైగా ఈయనగార్ని విసిగించకూడదట!!"

"అంత తేలిగ్గా తీసేస్తున్నావు కాని, నే నిప్పుడు రాస్తున్నదేమిటో నీకు తెలుసా?"

"తెలియదు!... తెలుసుకోవలసిన అవసరమూ కనిపించడం లేదు."

"అలా వీల్లేదు. తెలుసుకోవలసిందే. ఇదో పెద్ద గ్రంథం దీనిపేరు, "అన్యోన్య దాంపత్య సూత్రాలు" ఈ గ్రంథాన్ని రాసే భారాన్ని ఆలిండియా సైకలాజికల్ సొసైటీవారు నాపై వేశారు. ఈ గ్రంథం పూర్తయిన తర్వాత సైకలాజికల్ సొసైటీ వారు నాకు పదివేల రూపాయలు బహుమతి ఇస్తారు. నే నీవారంలోనే దీన్ని కంప్లీట్ చేస్తున్నాను."

"మీకు పదివేలు వస్తే, నాకో కాసు గొలుసు చేయించిపెడతారా?"

"ఓ! దానికేం భాగ్యం! నాలుగు జతల బంగారు గాజులు కూడా చేయిస్తాను. కాని ఈ గ్రంథం పూర్తి అవాలంటే నీ అవసరం కూడా వుంది."

"నా అవసరమా? నేను కవయిత్రినికాని, గ్రంథకర్తనుకాని కాదే!"

"నేనుమాత్రం కవినా? ఈ గ్రంథానికి కవిత్వంతో సంబంధంలేదు. నేను సంవత్సరాల తరబడి హ్యూమన్ సైకాలజీ స్టడీ చేస్తున్నాను. కొత్త కొత్త సిద్ధాంతాలను కనిపెడుతున్నాను. దంపతులు సుఖదాంపత్యాన్ని గడపటానికి ప్రథమ సూత్రం పరస్పర విశ్వాసం."

"అంటే?"

"అంటే ఒకరి మనస్తత్వం మరొకరు అర్థం చేసుకోవాలి. ఒకరిపై మరొకరికి విశ్వాసం కుదరాలి."

"లేకపోతే?"

"ఒకరి మనస్తత్వం మరొకరు అర్థంచేసుకోలేని పక్షంలో ఇరువురూ సుఖదాంపత్యాన్ని గడపలేరు. అంతేకాదు. ప్రతి పురుషునిలోనూ, ప్రతి స్త్రీలోనూ పొరపాటు అనేవి ఉంటూనే వుంటాయి. ఒకరు చేసిన పొరపాటు మరొకరితో చెప్పుకోవాలి!"

"చాలా బాగుంది! ఇవ్వాళ కింక పడుకోండి. రేపు మాట్లాడుకోవచ్చును."

"వేళాకోళం కాదు. జానకీ! నేను నిజంగానే చెబుతున్నాను. ఎంతో రిసెర్చి చేసిన మీదట, కనిపెట్టినదేమిటంటే అన్యోన్యదాంపత్య జీవితం దంపతుల పరస్పర విశ్వాసాలపై ఆధారపడివుంది. భార్య చేసిన పొరపాట్లను భయంచేతో, సిగ్గుచేతో

"పవన్"

భర్తతో చెప్పకుండా రహస్యంగా దాచటం, భర్తకూడా తన పొరపాటనూ, తన మనస్తత్వాన్ని భార్య ఎదుట విప్పిచెప్ప లేకపోవడంవల్ల భార్యాభర్తల మధ్య అనుమానాలూ, వైమనస్యబీజాలూ మొలకలెత్తి వారి హృదయాలలో చిచ్చు పెడుతున్నాయి."

"ఇంతకీ మీరు చెప్పేది ఏమిటి?"

"ఈ గ్రంథం పూర్తిచెయ్యటానికి, నీ అవసరం ఎంతైనా వుంది. నీ మనస్తత్వం పూర్తిగా తెలుసుకోవాలి. నీకేమీ భయం లేదు. భార్యాభర్తలమైనందువల్ల ఒకరి మనస్తత్వం మరొకరు తెలిసికొనవలసిన బాధ్యతా, హక్కూ మనిద్దరికీ ఉన్నాయి. అలా తెలుసుకొన్నప్పుడే మనం పరస్పరం విశ్వాసపాత్రులమై ఒకరిపై మరొకరికి అనుమానాలు లేకుండా జీవితం అమృతప్రాయం చేసుకుంటాం."

"మీరు నన్ను అడుగుతున్నదేమిటో నాకు అర్థం కావటం లేదు."

"ఇదిగో విను! మన వివాహం కాకపూర్వం నీ మనస్తత్వాన్ని గురించి విప్పంకోచంగా చెబుతావా?"

"అంటే"?

"స్వప్నవాస్తవవిత్త"

రామనాథం:—అదేం చిత్రమోగాని, మా ఆవిడకి ప్రతిరాత్రి తను లక్షాధికారి భార్య అయినట్లు కలలొస్తాయట."

సోమనాథం:—"నే నెవరితో చెప్పకోను మా ఆవిడికి పట్టపగలే అలాంటికలలొచ్చేస్తున్నాయి.

"మన వివాహానికి పూర్వపు సంగతులు. అప్పుడు నీ హృదయంలో కోర్కెలుండేవా? నీ హృదయం దేనికోసమైనా బాధపడేదా? నీ హృదయంలో ఎవరికైనా చోటిచ్చావా? నీ చరిత్రంతా చెప్పాలి."

"..............."

"సంకోచించకు! భయంలేదు. నేను నీకు సానుభూతి పరుడ్ని. నీ పొరపాట్లను నేను క్షమించాలి, నా పొరపాట్లను నువ్వు!"

"అయితే ముందు మీగురించి చెప్పండి. తర్వాత నా విషయం చెబుతాను."

"అయితే బాగానే ఉంది. విను! నేను కాలేజీలో చదువుతున్న రోజులవి. శాంత అనే అమ్మాయి మా క్లాస్ మేట్. ఎందుకో గాని నాకళ్ళు ఆమెను ఆకలిగొన్న సింగంలా చూసేవి. నాలోని వేడిరక్తం కట్టలుతెగి ప్రవహించేది కొంతకాలం గడిచింది. ఆమె అడిగింది, "మీనోట్సు ఒకసారియిస్తారా?" అని. సరేనని ఇచ్చాను. ఒకవారం గడిచింది. నేను విశ్వప్రయత్నం మీద అనేశాను "మిమ్మల్ని ప్రేమిస్తున్నా." అని. ఆమె నిర్ఘాంతపోయింది. ముఖమంతా కందగడ్డలా అయింది. నాకు ముచ్చెమటలు పోశాయి. శాంత చటుక్కున తిరిగివెళ్ళిపోయింది. నేను చేసిన తెలివితక్కువ పనికి చాలా నొచ్చుకున్నాను. కొంపతీసి, శాంత ఏం చేస్తుందో అని భయపడ్డాను. తర్వాత రోజున క్లాసు వదిలినతర్వాత బయటికి వచ్చాను. కొంచెందూరంలో శాంతా,

# ★ సైకాలజీ ★

(క)మలా వాదులాడుకుంటున్నారు. కమల, "చెబుతానుండు," అని శాంతని బెదిరిస్తోంది. శాంతి, "వద్దు, వద్దు"ని బ్రతిమాలుకుంటోంది. నాకేమీ అర్థం కాలేదు. కమల నాదగ్గరికి వచ్చింది. శాంతిసిగ్గుతో తలవంచుకుని పారిపోయింది కమల ఏమని చెప్పిందో తెలుసా? "శాంతి విషయమంతా నాతో చెప్పిందిలెండి ప్రభాకరంగారూ! మీరంటే దానిమనస్సు అదోలా ఉందట! నిన్న రాత్రి అసలు నిద్రపట్టనే లేదట! ఆసంగతి మీతో చెప్పడానికి సిగ్గుపడుతోంది," అని చెప్పింది. ఆ రోజు నాకుకూడా నిద్రపట్టలేదు. రోజులూ, నెలలూ గడిచాయి. సిగ్గుఎంతకాలం ఉంటుంది. చిలకా గోరింకల్లా తిరిగాం. శాంతను తప్ప మరెవ్వర్నీ పెండ్లి చేసుకోనని మాటిచ్చాను. శాంత డాక్టరు చదువుకని విశాఖపట్టణం వెళ్ళింది. సంవత్సరం తిరగకముందే నన్నూ, నా ప్రేమని తృణీకరించి, నన్నూ, ఈ లోకాన్ని మరచి శాశ్వత నిద్రపోయింది. ఈ సంగతి నీతో చెప్పి, నా హృదయంలోని భారాన్ని తగ్గించుకుందామని మన వివాహం అయిన దగ్గరనించీ అనుకుంటున్నాను. ఆ సమయం ఇప్పుడు దొరికింది. ఇక నీ చరిత్ర చెప్పు జానకీ! సంకోచపడకు. నా దగ్గర ఏమీ దాచకుండా చెప్పు! ఒకళ్ళ మనస్సుని మరొకళ్ళు అర్థంచేసుకున్నప్పుడుకదా అన్యోన్య దాంపత్యం!!"

"అవును! నా చరిత్ర అంతా చెబుతున్నాను ఆనాటి మధురస్మృతులు నేడు తుడిచివేద్దామన్నా చెరగనివి. నాకింకా కళ్ళకు కటినట్లున్నాయ్! అప్పటికింకా మన వివాహం కాలేదు. అతను..."

"సంకోచపడకు జానకీ! నీవు చెబుతున్నది నీ సానుభూతిపరుడైన నీ భర్త దగ్గరనే!"

"అతను నన్నెంతగానో ప్రేమించాడు."

"......................."

"బజారునించీ రోజూ సాయంత్రం పువ్వులు తీసుకొచ్చేవాడు."

ప్రభాకరం ముఖం ఎందుకో అదోలా అయిపోతోంది. ఈ విషయం జానకి గమనించకపోలేదు. కాని తన నిజవృత్తాంతము అపదలుచుకోలేదు. చెప్పుకుపోతూనేవుంది.

"నేనూ అతనిని ప్రేమించాను. అతని దర్శనంకోసం తహతహలాడేదాన్ని. అతను దగ్గరలేనప్పుడు ఎప్పుడు వస్తాడా? ఎప్పుడు వస్తాడా? అని తపించేదాన్ని."

ప్రభాకరానికిదంతా కర్ణకఠోరంగా వుంది. జానకిమాత్రం చెప్పుకుపోతోంది.

"అతడే నా సర్వస్వమనుకునేదాన్ని. అతను తన కౌగిలిలోకి తీసుకుని నా బుగ్గలు ముద్దుపెట్టుకునేవాడు. నా శరీరం పులకరించేది. తన ఒడిలో పడుకోబెట్టుకుని చక్కిలిగింతలతో నన్ను నవ్వించేవాడు. నాకు చాలాఆనందంగా వుండేది. ఎప్పుడూ ఇలాగే వుంటే బాగుండు ననుకునేదాన్ని..."

ఇంకా ఏదేదో చెప్పుకుపోతోంది. అతనిలో అసూయ, ద్వేషం పెనుతుఫానులాగ విరుచుకు పడుతున్నాయ్! అతని కళ్ళు నిప్పుల్లా మెరుస్తున్నాయ్! అతని కళ్ళ ముందు జానకి నాగుపాములా కనిపిస్తోంది. అతనిలో సహనం పూర్తిగా నశించింది.

ఆవేశంతో అన్నాడు, "ఛీ! కులటా!"

"శాంతించండి! మీరు ఆదర్శపురుషులనీ, నా నిజవృత్తాంతం నిస్సంకోచంగా చెప్పమన్నారు కాబట్టి, నేను చెబుతున్నాను"

"ఇక చాలు! ఈ సంగతి మన వివాహం కాకముందు చెప్పక పోయావా?"

ప్రభాకరంలో ద్వేషాగ్ని పిశాచమై పరవళు తొక్కింది. లేచాడు. వంటింట్లోకి వెళ్ళాడు కత్తిపీట తీసుకు వచ్చాడు. జానకిలో ఇప్పుడు భయము, సిగ్గు, సంకోచమూ మచ్చుకైనా లేవు. ఆమె మరింత గంభీరంగా వుంది. ఈ గంభీరత ప్రభాకరానికి తలకొట్టినట్లుంది ఇంతకు ముందు ప్రభాకరం చెప్పిన మాటలన్నీ జానకికి జ్ఞాపకం ఉన్నాయ్! కాని ప్రభాకరం మాత్రం అసూయా ద్వేషాల వెనుక తన వాగ్దానాలన్నీ మరచిపోయాడు. ప్రభాకరం అన్నాడు. "జానకీ! ఛీఛీ నిన్ను పేరు పెట్టి పిలవకూడదు...కులటా! తెలిసింది నీ సంగతి. ఇంకా సిగ్గులేక చెబుతున్నావ్! నీ పాపం పండింది."

ప్రభాకరం విస్మయానికి తిరుగలేదని తెలుసు! కొద్ది క్షణాలలో తన నీలాకాన్నించి విముక్తి చేస్తాడని తెలుసు!! కాని జానకి చలించలేదు. మృత్యువంటే భయపడలేదు. జానకిలోని ఈ గంభీరత చూసినకొద్దీ ప్రభాకరం మరీ రౌద్రమూర్తి అవుతున్నాడు. కత్తిపీట పైకి ఎత్తాడు.

అడిగాడు ఆఖరి ప్రశ్న చాలా కర్కశంగా, "ఎవడే వాడు?"

జానకి చలించలేదు నెమ్మదిగా చెప్పింది "అతని పేరు గోపాలం"

"గోపాలం??"

"అవును! గోపాలం"

"ఎవడువాడు?" అన్నాడు మరింత కర్కశంగా.

"గోపాలం మా నౌఖరు. అతని వయస్సు 60 సంవత్సరాలు. అప్పుడు నా వయస్సు నాలుగు సంవత్సరాలు. అతని ఒడిలో విశ్వాన్ని మరచి ఆడుకునేదాన్ని." ★


## అతిమూత్ర వ్యాధి నెమ్మదించును

మూత్రంలో చక్కెరపోవటం అతిమూత్ర వ్యాధి (DIAB-TES) అంటారు. ఇది ఎంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని పాలబడినవారు ఆరోగ్యకారోగ్యమృత్యువుకు అపన్నమౌతుంటారు ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి ఎక్కువగా దాహం, ఆకలి, తరచుగా చక్కెరతోగాని, లేక చక్కెరలేకుండగాని మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి. వీనస్ ఛారమ్ అనేక సంవత్సరముల పరిశోధనల ఫలితంగా తయారు కాబడినది. దీన్ని వాడటంవల్ల వేనకు వేల మందిమృత్యుముఖమునుండి బయటపడ్డారు దీన్ని వాడితే రెండవలేక మూడవ రోజునుండేమూత్రంలోచక్కెర తగ్గించి. అత్యధిక మూత్రంకూడా నివారిస్తుంది మూడురోజుల తర్వాత మీకు బాగా తేలిక ఇస్తుంది దీనికి పత్యంలేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. వివరములు గల ఇంగ్లీషు కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపెదము.

60 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

Venus Research Laboratory (A.P.)
P. O. Box No. 587, Calcutta.






54. బందర్ వీధి, మద్రాసు - 1.
బ్రాంచీలు: హైదరాబాదు, విజయవాడ.